నిత్య వ్యాయామంతో..

గుండె జబ్బులకు చెక్

2 లో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శనివారం 30, సెప్టెంబర్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

కేటీఆర్ పర్యటనను.. విజయవంతం చేయండి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మంత్రి కేటిఆర్, వేమల ప్రశాంత్ రెడ్డి తో కలసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. నేడు జరుగనున్న మంత్రుల పర్యటన గురించి మంత్రి పువ్వాడ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రుల పర్యటన ఇలా ఉంటుంది. నాలుగు నియోజకవర్గాలలో ఖమ్మం, వైరా, భద్రాచలం, సత్తుపల్లి లో మంత్రులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. హెలికాప్టర్ లో నేరుగా గుబ్బగుర్తి కి చేరుకోనున్న కేటీఆర్ అనంతరం గుబ్బగుర్తిలో ఆయిల్ ఫామ్ ప్యాక్టరీ ప్రారంభం అనంతరం ఖమ్మంలో 1350కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చెస్తారు. లకారంలో ఎన్ టిఆర్ పార్క్, అమృత్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కి శంకుస్థాపన చేస్తారు. త్రీ టౌన్ పరిధిలోని గోళ్లపాడు ఛానల్ మీద ఏర్పాటు చేసిన పది పార్క్ లు అన్నింటిని కలిపి ప్రారంభోత్సవం చేస్తారు. లకారం చెరువు వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెస్తారు. మున్నేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు ను తీగల బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తారు. విడిఓస్ కాలనీ లో వెజ్ అండ్ నాన్ వేజ్ మార్కెట్ ప్రారంభోత్సవం చేస్తారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద ఖమ్మం ప్రగతి నివేదిన సభ నిర్వహిస్తారు. ఖమ్మం, కార్పొరేషన్ పరిధిలో చేసిన పట్టణ ప్రగతి డాక్యుమెంటరీ ప్రదర్శన ఉంటుంది. భద్రాచలంలో గోదావరి కరకట్టకు 38కోట్లతో నిధులు మంజూరు కూనవరం రోడ్డు లో శంకుస్థాపన చేస్తారు. అంబేద్కర్ సెంటర్ లో సెంట్రల్ లైటింగ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 2బీ30 ని కి సత్తుపల్లిలో బహిరంగ సభ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చెస్తారు. ప్రతి సంవత్సరం కేటిఆర్ వందల కోట్లు నిధులు తీసుకుని వచ్చారు, వస్తున్నారు అభివృద్ధి కి నిధులు ఇచ్చారు... అండ దండలు ఇచ్చారని మంత్రి పువ్వాడ అన్నారు. గతంలో అభి వృద్ధి సాధ్యమైందా.! ఆలోచన చేయాలి అసెంబ్లీ వేదికగా ఖమ్మం అభివృద్ధి ని అభినం దించారు... కేసీఆర్, కేటీఆర్ ఖమ్మం అభివృద్ధి పై చాలా ప్రకటనలు చేశారు,ఇతర జిల్లాల ప్రజా ప్రతినిధులకు కూడా తెలిపారు.

భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీకి
భారీ షాక్

బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్

కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్

భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జి తాతా మధుసూదన్, ఎంపీ మాలోతు కవిత, భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తేల్లం వెంకట్రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, తదితరులు బీఆర్ఎస్ గూటికి చేరారు. భద్రాచలం కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు శుక్రవారం కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, కెసిఆర్ సారథ్యమే రాష్ట్రానికి శ్రీరామరక్షని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని పార్టీలో చేరిన నాయకులను వారు కోరారు. యువనేత కేటీఆర్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాండ్ర వెంకట రమణ, చర్ల ఎంపీపీ కోదండ రామయ్య, వాజేడు జెడ్పీటీసీ పుష్పలత, వాజేడు ఎంపీపీ శ్యామల సీత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోలిసెట్టి రంగారావు, ఉడత రమేష్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, తాండ్ర నరసింహారావు, మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు రేపాక పూర్ణ చంద్ర, దుద్దునూరి సాయిబాబా, డివిజన్ సీనియర్ నాయకులు, కోటగిరి సత్య నారాయణ, సర్పంచ్లు ఉబ్బా వేణు, వేకటేశ్వర్లు, పూసం ధర్మరాజు, ఎంపీటీసీ లు సొడి తిరుపతిరావు, మడకం రామారావు, సీతారాములు, మడకం నాగేంద్ర బాబు, అంజు పాక సర్పంచ్ కారం మల్లేష్, తోటా రమేష్, కల్లూరి ఆదినారాయణ, కొమరం గణేష్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు సతీష్, తెల్లం నరేష్, ఉబ్బి వేణు, ఉబ్బి సంపత్, కుంజా రమాదేవి, కోటబోయిన సాయికుమార్, అరవింద్, పూజారి ప్రవీణ్, గండీబెల్లి హనుమంతరావు, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు సుధాకర్, చిన్నారావు తదితరులు ఉన్నారు.

ఖమ్మంలో రూ.1370 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు శంకుస్థాపనలకు విచ్చేయుచున్న యువనాయకుడు, మంత్రివర్యులు
శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారికి
స్వాగతం సుస్వాగతం

నిత్య వ్యాయామంతో.. గుండె జబ్బులకు చెక్

ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ

వనం నాగయ్య, కెరటం న్యూస్

నిత్య వ్యాయామం, జీవనశైలి మార్పుతో గుండె జబ్బులను పూర్తిగా నివారించవచ్చని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ అన్నారు. శుక్రవారం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ లో శుక్రవారం "ప్రపంచ హృదయ దినోత్సవాన్ని" పురస్కరించుకుని గుండె జబ్బులు గుండె పని విధానంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ పేర్ల హర్షతేజ పాల్గొని మాట్లాడుతూ.. గుండె పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే నిత్య వ్యాయామం, చక్కని జీవనశైలి అలవర్చు కోవడం ద్వారా మానసిక ఒత్తిడి, అలసట, వ్యాకులత తగ్గించుకోవచ్చని, అలాగే గుండె సంబంచిన లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుని సంప్రదిస్తే పెద్ద ముప్పును తప్పించవచ్చని చక్కని సూచనలు, సలహాలతో అవగాహన కలిగించి, వాకర్స్ సభ్యుల సందేహాలను నివృత్తి గావించారు. ప్రస్తుత కాలంలో 'హార్ట్ ఎటాక్"తో ఎంతోమంది వయస్సుతో సంబంధం లేకుండా మరణిస్తున్నారని తప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ పేర్ల హర్ష తేజను కమిటీ సభ్యులు బోకే శాలువా, పూలతో ఘనంగా సన్మానం గావించి డాక్టర్ తో మైదానంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కొండమీది వెంకట్, రాకం శ్యామ్ బాబు, డాక్టర్ ఆదిశంకర్రావు, డాక్టర్ శోభాదేవి, దామోదర్ రెడ్డి, అంబాల వెంకటేశ్వర్లు, గణేష్, సత్యం, వెంకట్ బాబు, మంగ, రజనీ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు పీడీఎస్‌యూ బహిరంగ లేఖ

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఈ సమస్యను పరిష్కరించి జిల్లాలో పర్యటన చేయాలని పీడీఎస్ యూ ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ అన్నారు.

డిమాండ్స్.. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్5135 కోట్లను విడుదల చేయాలి. గురుకులాలు మరియు హాస్టల్స్ సొంత భవనాలను ఏర్పాటు చేయాలి. ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి తక్షణమే ఉద్యోగాలను భర్తీ చేయాలి. ఫీజులు తీసుకుంటున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలి. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు మరియు పోస్టులు భర్తీ చేయాలి. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. ఎస్ ఆర్ బీ జీ ఎన్ ఆర్ అటానమస్ పీజీ కాలేజీకి సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలి. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలోవిద్యార్థులు చనిపోతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఎందుకుంది దీనికి సమాధానం చెప్పి జిల్లాలో పర్యటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయమే లక్ష్యంగా పనిచేయాలి..

ఇల్లందులపాడు బూత్ కమిటీ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ ఇల్లెందులపాడు బూత్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉద్దేశించి మధిర టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్నటువంటి అన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి ని ప్రజలకు వివరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటం ప్రతి 100 ఓట్లు కి ఒక సభ్యుడు బాధ్యత తీసుకొని పోలింగ్ రోజున వారందరినీ కూడా ఓటు వేసే విధంగా చూసే బాధ్యత కూడా బూత్ కమిటీ సభ్యులు తీసుకొని పనిచేయాలని మళ్ళీ కేసీఆర్ గారిని అధికారంలో తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో మధిర శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరావు ఇల్లెందులపాడు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఖమ్మంలో పోస్టర్ వార్

ఖమ్మంలో కాంగ్రెస్ నగరాధ్యక్షుడు పేరుతో పోస్టర్లు పోస్టర్లను చించేసిన గుర్తు తెలియని వ్యక్తులు.

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

కాంగ్రెస్ గ్యారంటీ కార్డు
కాంగ్రెస్ గ్యారంటీ కార్డు

ఖమ్మంలో పోస్టర్ల వార్ నడుస్తోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రచార పోస్టర్లను ఖమ్మం నగరంలో అంటించగా వాటిని చికటి పడగానే గుర్తు తెలియని వ్యక్తులు చించేశా రు. అందుకు గాను పోస్టర్ల చింపిఎ ేతపై పోలీసులకు ఫిర్యాదు చేసేం దుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దమైయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే నేడు ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాలో, ఖమ్మం నగరంలో పర్యటిస్తున్నారు. రాష్ట్ర ఐటీశాఖ, పురపాలక శాఖ మంత్రి కె.టీ.రామారావు, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ఖమ్మం జిల్లాలో, ఖమ్మం నగరంలో పర్యటిస్తున్నారు. వారి రాక కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇది ఒక వైపు జరుగుతుంటే.. మరో వైపు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాల గురించి ఖమ్మం నగరంలో పోస్టర్లను అంటిం చారు. ఖమ్మం నగరంలోని ఆయా ప్రాంతాల్లో పోస్టర్లను అతికించగా పలు ప్రాంతాల్లో పోస్టర్లను కొందరు గుర్తు తెలి యని వ్యక్తులు చించేశారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రచార పత్రాలు ఖమ్మం జిల్లా మొత్తం అతికించి, భారీగా కౌటట్లు పెట్టుకోవ చ్చు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు కేవలం పోస్టర్లను అతికిం చుకుంటే చింపడం ఎంత వరకు సమంజసమని పీసీసీ సభ్యులు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు ఎండి. జావిద్ ప్రశ్నించారు. పోస్టర్లను చించేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని, ఈ అంశంపై కచ్చితంగా నినదిస్తామని అన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మాధవి రెడ్డి

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అదేశాలతో, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవిరెడ్డి సెప్టెంబర్ 17న తుక్కుగూడలో జరిగిన విజయబేరి సభలో తెలంగాణా ప్రధాత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు హామీలతో కూడిన గారెంటీ కార్డులను కాకరవాయి గ్రామం లో గడప గడపకు గారెంటీ కార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురిగి రాములు, గుండాల ఎల్లయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు దామర్ల సతీష్, కొత్తపల్లి మధు,మోరపాక నాగయ్య, యువజన కాంగ్రెస్ నాయకుడు సలికంటి రమేష్, తన్నీరు మల్సూర్, గుండబోయిన శ్రీశైలం, కొత్తపల్లి శ్రీను, వీరమళ్ళ నరేష్, బండారుపల్లి భద్రయ్య, కొత్తపల్లి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

తుములూరి రాజాను సన్మానించిన మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో పట్టణంలోని బర్గర్ పెయింట్స్ డిస్ట్రిబ్యూటర్స్ తూములూరి రాజాను ఘనంగా శాలువాతో సన్మానించి అభినందించిన స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి కమిటీ సభ్యులు సిమ్మర్స్. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.... స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వినాయక చవితి కార్యక్రమంలో భాగంగా లడ్డు పాటను అధిక సంఖ్యలో పాడి దక్కించుకున్నందుకు అసోసియేషన్ వారికి సహకరించినందుకు ఆనందంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద లడ్డు పాటను దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించిన స్విమ్మింగ్ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, చుక్క రాంబాబు, అబ్రహం, కొలగాని ప్రసాదు, మైనీడి పూర్ణ, రంగిశెట్టి శీను, మాచర్ల శ్రీను, ఇన్నాల్ రాము, ఊట్కూరి భాస్కరరావు, బజాజ్ సాంబి రెడ్డి, శీలం శ్రీనివాస రెడ్డి, సైదులు, మార్తా శ్రీను, కస్తాల సతీష్, పున్నయ్య, అమర్నేని నవీన్ గారు, కేవన్ఆర్, గండూరి రాంబాబు, దుర్గాప్రసాద్, కొత్తూరు నరసింహారావు పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్యలు పరిష్కరించకుండా ఖమ్మం జిల్లాకు వస్తున్న..

కేటీఆర్‌ను అడ్డుకుంటాం

- **మెగా డీఎస్సీ, గ్రూప్ వన్,నిరుద్యోగ భృతి, ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమ, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ లాంటి హామీల సంగతి తేల్చకుండా ఖమ్మం జిల్లాలో ఎలా పర్యటిస్తారు**
- **డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల ప్రభాకర్,షేక్ బషీరుద్దీన్**
- **అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారాలకు వస్తే సహించేది లేదు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్**

దరిపల్లి భాస్కర్, కెరటం న్యూస్

అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారాలు చేసుకుంటూ, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఖమ్మం జిల్లాలో పర్యటన చేస్తామంటే సహించేది లేదని, అట్లాంటి పర్యటనను అడ్డుకుంటామని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మద్దాల ప్రభాకర్ షేక్ బషీరుద్దీన్‌లో అన్నారు. స్థానిక సంఘం కార్యాలయంలో చింతల రమేష్ అధ్యక్షులు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ రేపు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఖమ్మం పర్యటన అడ్డుకుంటామని, ఎందుకంటే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఆర్భాటంగా అభివృద్ధి పేరుతోనే రాజకీయ ప్రచారం చేసుకోవడానికి వస్తున్నారని అందుకే అడ్డుకుంటామని ఆయన సందర్భంగా అన్నారు. నిరుద్యోగ సమస్యలు ఎక్కడ వేసిన గోంగలీ అక్కడే ఉందని మెగా డీఎస్సీ ఏమైందని, గ్రూప్ వన్ గురించి చర్చే లేదని, నిరుద్యోగ భృతి విధివిధాన ఇంతవరకు ప్రకటించ లేదని, ఖమ్మం జిల్లా కేంద్రంగా మినీ పరిశ్రమ మాట ఏమైందని, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పరిస్థితి ఏంటని, ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ మాట ఏమైందని ఇలాంటి హామీలు పోయిన ఎన్నికల ముందు ఇచ్చి మళ్లీ హామీలు ఇచ్చే దానికోసం పర్యటనలు అంటే ఖమ్మం జిల్లా ప్రజలు, నిరుద్యో గులు చూస్తూ ఊరుకోరని అని అన్నారు. ప్రభుత్వ హాస్టల్ హై స్కూల్స్ లో అనేక సమస్యలు ఉన్నాయని వీటి గురించి మాట్లాడాలని ఆయన అన్నారు. అభివృద్ధి పేరుతో రాజకీయ ప్రచారం కోసం వస్తున్నారని నిజమైన అభివృద్ధిని ఎప్పుడూ డివైఎఫ్ఐ అడ్డుకోదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కూరపాటి శ్రీను, రావులపాటి నాగరాజు, సత్తెనపల్లి నరేష్, శీలం వీరబాబు, ఉపేంద్ర నాయక్, దిండు మంగపతి, పొనం మురళి, శ్యామ్, సాయి, సందీప్ పాల్గొన్నారు.

జిఎంపిఎస్ జిల్లా నాయకత్వంపై ..

అక్రమ కేసులు ఎత్తివేయాలి

వృత్తిదారుల సమన్వయ కమిటీ కన్వీనర్ ఎర్ర శ్రీకాంత్

దరిపల్లి భాస్కర్ కెరటం న్యూస్ ప్రతినిధి

గొర్రెల పంపిణీ పథకంలో డీడీలు కట్టి 15 నెలలుగా యాదవ్, కురములు తీవ్ర ఇబ్బందులు పడతుంటే గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 22న కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించి సమస్యను శాంతియుతంగా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించమని కోరినందుకు అక్రమంగా జిఎంపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతలచెర్వు కోటేశ్వరావు, తుషాకుల లింగయ్య లతో పాటు మరో 10 మందిపై అక్రమ కేసులు బనాయించడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ యర్రా శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. స్థానిక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యాలయంలో శ్రీకాంత్ మాట్లాడుతూ 11 వేల కుటుంబాలు 43,750/- చొప్పున డబ్బులు చెల్లించి 15 నెలలుగా వడ్డీలు కడుతూ తీవ్ర మనోవేదనకు గురవుతుంటే సమస్యను పరిష్కరించాల్సింది పోయి వారి తరఫున అడిగినందుకు జియంపియస్ నాయకత్వంపై యాదవ్, కురుమలపై అక్రమ కేసులు బనాయించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. నిర్బంధాలతో, అక్రమ కేసులతో ప్రజాగ్రహాన్ని ఆపలేరు అనే హెచ్చరించారు. కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, గతంలో ప్రజా ఉద్యమాల పట్ల ఉద్యమకారుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిన ముఖ్యమంత్రులకి అధికారులకి ఈరోజు ఏ గతి పట్టిందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈరోజు ప్రభుత్వం వృత్తిదారులందరికీ వివిధ పథకాలు తీసుకొ స్తున్నామని ప్రచార ఆర్భాటాలు చేస్తూ, ఆచరణలో మాత్రం అక్కడక్కడ వెంగిలి మెతుకులు విధించినట్టు ఒకరిద్దరికి ఇస్తూ వృత్తిదారులను తీవ్ర మోసం చేస్తుం దని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగమేనని అన్నారు.

నలుగురు సీఎంల సాక్షిగా ..

జర్నలిస్టులను వంచన

- **ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ఎప్పుడు**
- **కేటీఆర్ ఏ మొఖం పెట్టుకొని జిల్లాకు వస్తున్నావ్**
- **కాంగ్రెస్ పై విష ప్రచారం చేస్తే సహించేది లేదు**
- **జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

దరిపల్లి భాస్కర్, కెరటం న్యూస్

నలుగురు సీఎంల సాక్షిగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో జర్నలిస్టులను ముఖ్యమంత్రి కేసిఆర్ వచించాడాని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ కష్ట నష్టాలను అనుభవిస్తున్న మీడియా మిత్రుల కు ఇస్తానన్న ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.పది ఏండ్లుగా రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అప్పులు మాత్రం విపరీతంగా పెరిగాయని ఆరోపించారు.మోస పూరిత ప్రకటనలతో రెండు పర్యాయాలు అధికారానెక్కి ప్రజలను మోసం చేసిన కెటిఆర్ మళ్ళీ మోస పూరిత హామీలతో జిల్లాకు రావడం సిగ్గు చేటని విమర్శించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశారో కేటీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రముఖల విగ్రహాల తొలగింపు పై కెటిఆర్ సమాధానం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించిన పోస్టర్లను తొలగిస్తున్నారని, బిజెపి,బీఆర్ఎస్లు కలిసి ప్రతిప క్షాలను అణగ దొక్కే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. అనంతరం కార్పొరేటర్లు దుద్దుకూరి వెంక టేశ్వర్లు, లాకవత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా లు మాట్లాడుతూ..ఒక్క మమత రోడ్, ఇల్లందు క్రాస్ రోడ్ కు వీధి దీపాలు, రంగు రంగు రంగుల వాల్ పెయింట్స్ తో నగరం అభివృద్ధి చెందదని నగరం లో అన్ని డివిజన్ లు అభివృద్ధి చెందితే అదే నిజమైన అభవృద్ధి అని అన్నారు. జిల్లాకు వచ్చే కెటిఆర్ అభివృద్ధి పై చర్చ కు రావాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పల్లెబోయిన భారతి చంద్రం, జిల్లా మైనారిటీ,%ాజ% సెల్, కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మోక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు లు పాల్గొన్నారు.

హరిత విప్లవ పితామహుడు

డా.ఎంఎస్ స్వామినాథన్

ఆయన మరణంతో వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయింది

స్వామినాథన్ మృతికి సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

భారత హరిత విప్లవ సారధి, వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ మృతి పట్ల సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వామినాథన్ మరణంతో దేశ వ్యవసాయ రంగం పెద్ద దిక్కును కోల్పోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటన యందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ 1965 నుండి 1985 వరకు భారతదేశంలో హరిత విప్లవాన్ని కొనసాగించి, ఆహార ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధి చేసిన శాస్త్రవేత్తగా స్వామినాథన్‌కు పేరుందని ఆయన గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చి, దేశ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అహర్నిశలు కృషి చేసిన శాస్త్రవేత్త స్వామినాథన్‌కు ప్రతి ఒక్కరూ నివాళు లర్పించాలని తెలిపారు. ఆహారం కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి భారతదేశం స్వావలంబన సాధించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. వ్యవసాయ రంగం బలోపేతానికి రైతు తన కాళ్లపై తాను నిలబడేందుకు స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులు ఎంతో ఉపయుక్తమైనవని పేర్కొన్నారు. వాటిని యధాతథంగా అమలు చేయడమే స్వామినాథన్ ఇచ్చే నిజమైన నివాళిలని తెలిపారు.

మేడిదపల్లి లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై వరాల శ్రీనివాస్

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మేడిదపల్లి గ్రామంలో గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం కమిటీ సభ్యులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై వరాల శ్రీనివాస్ పాల్గొని ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సర్పంచి బండ్ల విజయ సురేష్ ఎంపిటీసీ ఎర్ర పుష్పలత పాపిరెడ్డి కమిటీ సభ్యులు రాంపంగు వెంకన్న బండ్ల సంగయ్య బండ్ల ధోని రాంపంగు గోపి పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భద్రాద్రి బాపూ ముక్తేశ్వరరావు



- ఆయన చిత్రాలు భలా విచిత్రం
- గీతలతో అందమైన బొమ్మలకు ప్రాణం పోస్తున్న యువకుడు..
- అతిచిన్న బొమ్మల రూపకర్త
- 0.8 సెంటీ మీటర్ల గణేష్ విగ్రహంతో అబ్బురపరిచిన సాఫ్ట్ వేర్..
- సాక్షాత్తూ చినజీయర్ స్వామి చేత మంగళా శాసనాలు అందుకున్న కీర్తి
- చారిత్రక భద్రాద్రి రాములోరి సన్నిధిలో ఆయన గీచిన చిత్రాలు భద్రం
- మినీ బాపూగా అభివర్ణిస్తున్న భద్రాచలం రామయ్య భక్తులు

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఆయన ఓ యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.. ఆయన కుంచెపట్టుకుంటే చాలు ఇక ఆ చిత్రాలు ఆపురూపమై పోతాయి. ప్రాణం పోసుకుని మన మనసులతో ఊసులాడతాయి.. అది విఘ్నాలు తొలగించే వినాయకుని బొమ్మ కావచ్చు, కోదండ రాముడు, జానకి రాముడు శ్రీరామచంద్రుని సతీమణి సీతాదేవితో కలిసి ఉన్న చిత్రాల్కైనా సరే ఇట్టే ఆకట్టుకుంటాయి. వీటితో పాటు.. ఆల్చిప్పల్లాంటి పెద్దపెద్ద కండ్లు..గోరింటతో పండిన అతివల అరచేతులు..వేడుక చేసే యువతుల జడకుచ్చుల విసుర్లు..హొయలుగా సాగే అందమైన అమ్మాయిల హంస నడకలు.. మేని విరుపులు..కాటన్ చీరలతో కవ్వించే కన్నె పడుచులు.. పండిన మొగిలి పొత్తి పరిమళం.. ఇలా అణువణువూ తొణికసలాడే తెలుగుతనం ఆయన బొమ్మల్లో మనకు స్పష్టంగా కనిపిస్తుంది. ఇవన్నీ సమపాళ్లలో కలగలిపి ఆ బొమ్మలకు రంగులద్దితే... ఆ చిత్రకారుడి పేరు ముక్తేశ్వరరావు.

ఇంతకూ ఎవరీ భద్రాద్రి 'బాపూ..'

పరమ పావన, జీవన గోదావరి తీరాన ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం సీతారాములు కొలువై ఉన్న భద్రాచలంలో దారా బాలాజీ, నళినిలక్ష్మి దంపతుల ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు గోపీశ్వర్ కాగా, రెండో కుమారుడు

ముక్తేశ్వరరావు. ఇద్దరు అన్నదమ్ములూ ప్రముఖ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ముక్తేశ్వరరావు చిన్ననాటి నుండే బొమ్మలు గీయడం అన్నా, వాటికి అందమైన రంగులు అద్దడం అన్నా ఎనలేని అభిమానం. ఆయన అభిమానమే నేడు అందరికీ సుపరిచితున్ని చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే మంత్ర ముగ్దులను చేస్తోన్న ఆయన చిత్రాలు అపురూపంగా ఆకట్టుకుంటున్నాయి. అందమైన బొమ్మలను గీయాలన్న తపనతో నిత్యం జ్వలించేవాడు. అందుకే కఠోర శ్రమ, నిత్య సాధనతో, ఏకలవ్యునిలా నిత్యం పరిశ్రమించి అందమైన చిత్రాలకు నాంది పలికాడు. తెలంగాణలో భద్రాద్రి పట్టణంలో తన నివాసంలో తన బొమ్మలకు ఒంపు సొంపులు దిద్దిన వాడు.. గత గీతలతో బొమ్మలకు ఎన్నటికీ చెరగని ముద్రవేసిన వాడు.. అపురూపమైన కళను అద్ది, భద్రాద్రి వాసులకు ప్రసాధించిన వాడు.. చూడటానికి మౌనంగా, సౌమ్యంగా, నిరాడంబరంగా, కనిపించేవాడు.. సాక్షాత్తూ తనకెంతో ప్రీతిపాత్రమైన జగదానంద కారుడు, జగదభి రాముడు తన సతీదేవి సీతమ్మతో కొలువై ఉన్న భద్రాచలం పవిత్రాలయంలో కన కుంచెతో సీతారాముల చిత్రాలను గీసి మంత్ర ముగ్దులను చేసి ఔరా అనిపించాడు.

భద్రాద్రి బాపూ.. ముక్తేశ్వరరావు

అపురూపం ఆయన చిత్రం..

బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఒక పక్క సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే మరో పక్క బొమ్మలు గీయడం, టీషర్టులపై అందమైన రంగుల బొమ్మలు అద్దడం, భక్తులు మెచ్చేలా ముచ్చటైన మట్టి గణపతి ప్రతిమలను రూపొందిస్తూ భక్తి ప్రపత్తులు చాటుతు న్నారు. తనలోని కళకు పదునుపెట్టి సృజనాత్మకత చూపుతు న్నారు. ఇటీవల సెంటీ మీటర్ కంటే తక్కువగా పరిమా ణంలో బుల్లి గణపయ్యను తయారు చేశాడు. కేవలం 0.8 సెంటీ మీటర్ల విగ్రహాన్ని తయారు చేసి ఆకట్టుకున్నారు. ముక్తేశ్వర రావు ఆరేళ్ల నుంచి ప్రతి వినాయక చవితికి మట్టి గణపతులను తయారు చేస్తూ బంధువులకు, స్నేహితులకు పంచుతున్నాడు. కాగా గతంలో శ్రీరామ చంద్రస్వామి దశ అవతారాలు, శ్రీరా మనవమి, పట్టాభిషేక ఘట్టాలను స్వయంగా మైక్రో బొమ్మలతో తయారు చేసిన 'రికార్డు'ను సైతం ముక్తేశ్వరరావు సొంతం చేసుకున్నాడంటే అతిశయోక్తికాదు. భద్రాద్రి రాములోరి చిత్రాలు రాములోరి ఆలయ అర్చకులనే కాదు, యావత్ వేద పండితులను ఆకట్టుకున్నాయంటే అతిశయోక్తి కాదు. కనులా రా చూసి మనసారా పూజించే ఆ సీతారామ చంద్రస్వామి వారి దివ్య మంగళ రూపాన్ని సహితం అచ్చం మూలవిరాట్ లానే ముత్తంగి అలంకారం లాంటి వివిధ చిత్ర కళాకృతులను, రామాయణ ఘట్టాలను చిత్రించి పలువురి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. దక్షిణ అయోధ్య భద్రాచలం స్థలపురాణంను చిత్రించి అందరినీ అబ్బురపరుస్తున్నాడు. చిన్నతనం నుంచే చదువుతో పాటు చిత్రలేఖనం, బొమ్మల తాయారిపై ఆసక్తి పెంచుకున్న ముక్తీశ్వర్ ఎవరి వద్ద శిక్షణ తీసుకోకుండానే స్వయంగా పేపర్లోని చిత్రాలను గీస్తూ, మట్టితో బొమ్మలు చేస్తూ పలువురి ప్రశంసలు అందుకున్నాడు.

సూక్ష్మ కళాఖండాలకు ప్రాణం పోస్తాడు..

తనకున్న అభిరుచి మేరకు అతి సూక్ష్మ కళాఖండాలను తయారు చేసే ముక్తీశ్వర్ తనతో పాటు ఆసక్తి ఉన్నవారికీ సూక్ష్మ కళాఖండాల తయారీలో శిక్షణ కూడా ఇస్తున్నాడు. ఏదో చిన్న అభిరుచిగా ప్రారంభమైన తన కళా నైపుణ్యాన్ని అందరు ప్రశంసించే స్థాయికి వెళ్తుందని ఊహించలేదని ముక్తీశ్వర్ అంటున్నాడు. తల్లిదండ్రులు దారా బాలాజీ, నళినీలక్ష్మి ఆధ్యాత్మిక ప్రవృత్తి కలిగిన వారు కావడంతో ప్రత్యేకంగా ఆధ్మాత్మిక చిత్రాలపై ఆసక్తి కనపరిచేవాడు. రామయ్య ఉత్సవ మూర్తులను గీయడంలో తనదైన శైలిని రూపొందించుకున్నాడు. కరోనా లాక్డౌన్ రావడం, తద్వారా ఉద్యోగ విధులను ఇంటి వద్ద నుంచే పూర్తి చేయాల్సి రావడం, తగిన ఖాళీ సమయం దొరకడంతో తనలోని కళాకారుడికి మరింత పదును పెట్టాడు. శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి జరిగే ప్రతి ఉత్సవంలోని మూర్తులను, ఆభరణాలను తదితర వస్తువులను అచ్చుగుద్దినట్లుగా రూపొందించటం ఈ యువకుడి ప్రత్యేకత. రామాలయంలో ప్రతి సోమవారం మూలమూర్తులకు ముత్తంగి అలంకరణ చేస్తారు. రామయ్య మూలమూర్తులను చిత్రీకరించి వాటిపై ముత్యాలతో పొదిగి ముత్తంగి అలంకరణను అదేవిధంగా రూపొందించాడు. 2020 భద్రాచలంలో జరిగిన ముక్కోటి సందర్భంగా రామయ్యను వివిధ అవతరాల్లో అలంకరించిన విధంగానే తన ఇంట్లో స్వామి వారి మూర్తులకు అదేవిధంగా ప్రతి రోజు ఒక అలంకరణను రూపొందిస్తాడు. తన ఇంటినే 'రామయ్య సన్నిధి'గా మార్చాడు. 2021 శ్రీరామనవమి రోజున ఇంటిలోనే స్వామి వారిని కొలువు తీర్చి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించాడు. రామదాసు చేయించిన ఆభరణాలు, స్వామి వారి కల్యాణం జరిగే మండపం, వెండి సింహాసనం వంటి వాటిని తయారు చేశాడు. వాటితో పాటుగా శివుడు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, వెంకటేశ్వరస్వామి చిత్తరువులను చిత్రీకరించి పలు ఆలయాలకు బహూకరించాడు. ఈ యువకుడు రూపొందించిన రాములోరి ఉత్సవ విగ్రహ చిత్రపటం రామాలయంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఉంచటం విశేషం.

చినజీయర్ స్వామి మనసు గెలిచిన ఆర్టిస్ట్..

చినజీయర్స్వామి, ఆయన తల్లి, రామాలయ వేద పండితులు గుదిమెళ్ల మురళీ కృష్ణమాచార్యుల చిత్ర పటాలను రూపొందించి వారికి బహుమతిగా అం దచేశాడు. ఇటీవల భద్రాచలం వచ్చిన చినజీయర్ స్వామికి ఆయన, వారి అమ్మ చిత్రపటాలను అంద జేయగా ఆయన ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ప్రశంసించారు. మంగళశాసనం అంద జేశారు. మక్వేశ్వరరావు చిత్రలేఖనంతోపాటు అతడు దుస్తులపై పెయింట్ వేయగలడు.

తొలి ప్రయత్నం నిరాశ పరిచినా పట్టువదలని విక్రమార్కుడు...

దారా ముక్తేశ్వరరావు చిరుప్రాయం నుండే బొమ్మలు గీసి అబ్బుర పరిచేవాడు. ఆ క్రమంలోనే భద్రాద్రి బాలోత్సవ్ కార్యక్రమంలో తను పోటీలో పాల్గొని తన చిత్రాలు గీసి అబ్బుర పరిచాడు. ఏమైందో ఏమో కానీ తృటిలో ఆయనకు అవార్డు మిస్ అయింది. అయినా అక్కడ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వచ్చిన వారి మనసులో మాత్రం మన ముక్తేశ్వర్ పేరు మార్మోగిపోయింది. భవిష్యత్తులో మంచి ఆర్టిస్ట్ అయ్యే అవకాశం ఉందనీ, ఇదే కృషి కొనసాగించాలని సూచించారు. తన తొలి ప్రయత్నంలో నిరాశ ఎదురైనా సవాల్గా తీసుకుని తనలోని సృజనాత్మకతకు పదునుపెట్టి నేడు అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నాడు. ఫలితంగా పలు దినపత్రికలు, చానళ్లలో, ప్రధాన మీడియా స్రవంతిలో తన ప్రతిభ గురించి ప్రసారం కావడంతో దేశ, విదేశాల్లోనూ ఆయనకు అభిమానులు తయారయ్యారు. ప్రస్తుతం ఆయన గీసిన బొమ్మలు అమెరికా, అస్ట్రేలియా తదితర దేశాల్లోని తమ వారు తీసుకెళ్లడం గమనార్హం.

కుటుంబ ప్రోత్సాహం మరువను: దారా ముక్తేశ్వర్‌రావు

చిన్నప్పటి నుంచి చిత్రలేఖనంపై ఆసక్తి ఉంది. కోవిడ్ లాక్‌డౌన్ కారణంగా వచ్చిన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాను. అమ్మా, నాన్న, పిన్ని కొదుమూరి సునీత, చెల్లి దర్శిని, శిరీష ప్రోత్సాహం, అమ్మమ్మ, తాతయ్య కాకరపర్తి సామ్రాజ్యం, అప్పారావు, స్నేహితుడు దీక్షిత్, తదితరుల సహకారంతో రామాలయంలో జరిగే ఉత్సవమూర్తుల అలంకరణను రూపొందించగలిగాను. ఉద్యోగం చేస్తూనే వీటిని రూపొందించాను. రాములోరు కొలువై ఉన్న భద్రాచలంలో ఆయన చిత్రాలను రూపొందించటం నా అదృష్టంగా భావిస్తున్నాను.